క్లుప్తంగా

దేశానికి రైతే వెన్నముక



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కమలాపురం : దేశానికి రైతే వెన్నముక అని వేదాస్ యూపీ స్కూల్ హెచ్ఎం వసుంధర తెలిపారు. శనివారం పట్టణంలో వేదాస్ స్కూల్ విద్యార్థులు గ్రీన్ డే ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు రైతు, భరతమాత, వ్యవసాయ పనిముట్లు, రైతు కూలీ వేషధారణలతో దేశానికి రైతు ఎంత ప్రాముఖ్యమో వివరించే వేషధారణలో విద్యార్థులు అలరించారు. రైతు పడుతున్న కష్టాలు, పండిస్తున్న పంటలు, రైతులు పంటలు పండిస్తేనే మనకు మెతుకులు కడుపులోకి దిగుతాయనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా రమణారెడ్డి



పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా రమణారెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. ఈనెల 31వ తేదీన ఆయన రిపోర్టింగ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రమణారెడ్డిని పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.

వైఎస్సార్ బీమా అందజేత



బాధిత కుటుంబ సభ్యురాలికి నగదును అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణానికి చెందిన మధుసూదన్‌రెడ్డి, బాబయ్యలు ఇటీవల సహజంగా మరణించడంతో వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వైఎస్సార్ బీమా మంజూరైంది. శనివారం వైఎస్సార్ బీమా కింద మంజూరైన రూ.లక్ష చొప్పున నగదును మృతుల కుటుంబ సభ్యులు శ్రీకంఠేశ్వరి, ఫక్రుబిలకు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

శిల్పారామంలో సినిమా ఆడిషన్స్

పులివెందుల టౌన్ : శ్రేష్ఠ సాధాని పిక్చర్స్ వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రొడక్షన్ నెంబర్-1 చిత్రానికి నూతన నటీనటులకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో స్థానిక శిల్పారామంలో శనివారం ఆడిషన్స్ ఏర్పాటు చేశారు. మా ఊరి సినిమా హీరో పులివెందుల మహేష్ హీరోగా ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే ఈ సినిమాలో రాయలసీమలో ఎంతో టాలెంట్ గల నటీనటులు ఉన్నారని.. వారికి అవకాశం కల్పించడమే మా ముఖ్య ఉద్దేశ్యమని సినిమా డైరెక్టర్ చంద్రభాను తెలిపారు. ఈ ఆడిషన్స్‌లో దాదాపు జిల్లా నుంచి 200 మంది పాల్గొన్నారు.


ఆర్థిక సాయం

పులివెందుల టౌన్ : పట్టణంలోని క్రిష్టియన్ లైన్ ఎస్సీ కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ప్రవీణ్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మృతుడి దహన సంస్కారాలకు రూ.5 వేలను అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చలపతి, ఉపాధ్యక్షులు టైటాన్స్, తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

సింహాద్రిపురం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో సోమవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా పాల్గొనాలన్నారు. తమ శాఖకు సంబంధించిన నివేదికలతో హాజరు కావాలన్నారు.

సీఐకి సన్మానం



సీఐ రోషన్‌ను సత్కరిస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్

సింహాద్రిపురం : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న రోషన్ సీఐగా పదోన్నతి పొందారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రోషన్‌ను పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్, రూరల్ సీఐ బాలమద్దిలేటి, పోలీసు సిబ్బంది పూలమాలలువేసి సత్కరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమపథకాల మంజూరులో మహిళలకు పెద్దపీట

వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే



ముద్దనూరులో డ్వాక్రా రుణమాఫీ సొమ్ము చెక్కును మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే

ముద్దనూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల మంజూరులో మహిళలకు ప్రాధాన్యమిస్తూ వారికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో 4వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న అంటే నమ్మకమని, ఆయన ప్రజల సంక్షేమం కోసం తపనపడుతున్నారన్నారు. నవరత్నాల ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటివద్దకే పథకాలు అందిస్తున్నాడన్నారు. ఇచ్చిన హామీ మేరకు 4 విడతలుగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ సొమ్ము జమచేశారన్నారు. చంద్రబాబునాయుడు గతంలో పంటరుణాల, డ్వాక్రా రుణాల మాఫీ పేరుతో రైతులను, మహిళలను మోసం చేశాడన్నారు. ప్రజలకోసం పాటుపడే జగనన్నకు మహిళలంతా తమ ఆశీస్సులు, దీవెనలు అందజేసి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పుష్పలత, ఇంద్రాణి, కళావతి, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, వెలుగు ఏపీ ధనుంజయ, ఏపీఎం ఇబ్రహీం డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ మినరల్‌వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఎర్రగుంట్ల : స్థానిక 12వ వార్డులో శ్రీ ఏరువాక గంగమ్మతల్లి దేవాస్థానం సమీపంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. 11, 12, 13 వార్డులలోని ప్రజలకు శుద్ధి నీటిని అందించడానికి ఈ వాటర్ ప్లాంటు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 13వ వార్డులో నివాసం ఉండే జ్యోతి అనే యువతి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు ఎమ్మెల్యే రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, 12వ వార్డు ఇన్‌చార్జి యూసఫ్, 11వ వార్డు కౌన్సిలర్ పెన్నారషీద్, 13వ వార్డు కౌన్సిలర్ కోకోకోల గౌస్ పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా జగనన్న పాలన



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిలంకూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డితో కలసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేవలం జన్మభూమి కమిటీలు ఎంపిక చేసిన వారికి మాత్రమే పథకాలు వర్తించేవన్నారు. తమ ప్రభుత్వంలో కుల మత, రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ కేవలం గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పథకాలు వర్తిస్తున్నాయన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చినా తాను తప్పక తీరుస్తానని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. సుందరయ్య కాలనీలో ఇంటింటికి వెళ్లి వారికి పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏవరైతే పథకాలు అందలేదని చెబుతున్నారో వెంటనే అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి ఎందుకు అందడం లేదో ఆరాతీసి వారికి పథకాలు అందించేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఎంపీటీసీ కొండయ్య, పార్టీ నాయకులు మోహన్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, సునీల్‌కుమార్, రామకృష్ణ, రామాజంనేయరెడ్డి, శరత్‌కుమార్ పాల్గొన్నారు.

జగనన్న పథకాలతో అన్ని వర్గాలకు లబ్ధి



ప్రజలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు సంక్షేమ పథకాలతో లబ్ధి పొందాయని వైఎస్సార్ సీపీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఆరవేటి శ్రీనివాసరాజులు తెలిపారు.

శనివారం మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారిన్ని చెన్నూరు 3వ వార్డులో నిర్వహించారు. ప్రతి కుటుంబంలో మేలు జరిగివుంటేనే మళ్ళీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని వారు ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరారు. జగనన్నను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈసారి మీరు ఆశీర్వదించి గెలిపిస్తే 40 ఏళ్లు తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. అలాగే కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడిపి అందరికి అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు రవిరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచులు సిద్దిగారి వెంకటసుబ్బయ్య, తుంగ చంద్రశేఖర్ యాదవ్, సుదర్శన్‌రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, నీలం శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ పిచ్చయ్య, టీఎన్ చంద్రరెడ్డి, శాస్త్రి, ఎంపీటీసీలు ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, దుంప నాగిరెడ్డి, రఘురాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, కిరణ్, మైనార్టీ నాయకులు, అన్వర్‌బాషా, వారిష్, హస్రత్, అబ్దుల్‌రబ్, కరీం, సాధక్ అలీ, జుమన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఎలక్ట్రికల్ అసోసియేషన్ల ప్రతినిధులు, వర్కర్లు



వేంపల్లెలో వేడుకలో పాల్గొన్న ఎలక్ట్రీషన్లు

పులివెందుల : పట్టణంలోని స్థానిక వాసవీ కల్యాణ మండపంలో శనివారం ఏపీ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్, పులివెందుల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సుబహాన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎలక్ట్రికల్ వర్కర్స్ శాంతియుతంగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో పులివెందుల, సింహాద్రిపురం ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యులు, వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రిషియన్ డే వేడుకలు

వేంపల్లె : కార్మికులంతా ఐక్యంగా ఉండి పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని సీనియర్ ఎలక్ట్రిషియన్ జిలాన్‌బాషా, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు మునికుమార్‌లు తెలిపారు. శనివారం ఎలక్ట్రిషియన్ డే సందర్భంగా స్థానిక మెయిన్ బజార్‌లో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు గాయపడితే అలాంటి కార్మిక కుటుంబాలు రోడ్డున పడకుండా బీమా సౌకర్యం కూడా ఉందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ ఎలక్ట్రిషన్లను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, సహాయ కార్యదర్శి యస్తాన్, అల్లానితోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి

పులివెందుల రూరల్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, సరైన రికార్డులు కలిగి ఉండాలన్నారు. బైకు, కారు నడుపుతున్న సమయంలో తప్పకుండా హెల్మెంట్, సీట్ బెల్టు ధరించాలన్నారు. అలాగే ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు అధిక లోడుతో ప్రయాణం చేయవద్దన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్, రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. చిన్నపిల్లలు సైతం వాహనాలను అతివేగంగా నడుపుతున్నారని తల్లిదండ్రులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి



ఇరు జట్ల క్రీడాకారులతో మాట్లాడుతున్న డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి

కమలాపురం : ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలని డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి తెలిపారు. ఈనెల 24 నుంచి స్థానిక గురుకుల పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కబడ్డీ నియోజకవర్గస్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం జరిగే జంభాపురం, చెన్నూరు బాలుర, జంభాపురం, సీకేదిన్నెల బాలికల జట్లు తలపడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జంభాపురంకు చెందిన బాలుర, బాలికల జట్లు ఇతర జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు అన్నమయ్య జిల్లా నుంచి వచ్చారని, అలాగే వారు కోచింగ్‌లో శిక్షణ పొంది ఉన్నారని, వారు సచివాలయాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారితో తాము తలపడబోమని ప్రత్యర్థి జట్లు నిరసనకు దిగారు. దీంతో పీడీలకు క్రీడల నిర్వహణ తలనొప్పిగా మారింది. సమాచారం తెలుసుకున్న డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి అక్కడికి చేరుకుని ఇరు జట్లతో మాట్లాడారు. జంభాపురం జట్లులో ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని, అయితే వారు హౌస్ మ్యాపింగ్ చేసుకోవడం వలన ఇదంతా జరిగిందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ పోటీలు నిర్వహిస్తామని డీఎస్‌డీఓ తెలిపారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. షుగర్ పరీక్ష చేయించుకోవాలనుకునే వారు పడగడపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరులో ఉన్న యానాది కాలనీలోని భూమిని పలువురు అక్రమించారని దానిపై వెంటనే భూసర్వే చేయించి ఆక్రమణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ శనివారం తహసీల్దార్ నాగేశ్వరరావుకు సీపీఎం తరుపున వినతిపత్రం అందజేశారు.

వృక్షశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్



జమ్మలమడుగు : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకాలేజిలో వృక్షశాస్త్ర అధ్యాపకుడు పోకల సుబ్బరామిరెడ్డికి డాక్టరేట్ రావడం అభినందనీయమని కాలేజి ప్రిన్సిపాల్ గంజికుంట చంద్రశేఖర్ తెలిపారు. వృక్షశాస్త్ర అధ్యాపకుడైన సుబ్బారామిరెడ్డి ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్టఫర్ పర్యవేక్షణలో వృక్షశాస్త్రంలో టాక్సనమిక్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ అర్బస్క్యులర్ మైకో రైజల్ సంగయ్ కలనిజింగ్ ఫ్లెమింజియ వెస్టిట బెంత్ ఎక్స్ బేకర్ రూట్స్ పూర్తిచేసి విశ్వవిద్యాలయానికి సమర్పించగా ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారన్నారు.

తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలి

కొండాపురం : రబీ సీజన్‌లో సాగుచేసిన ప్రతి రైతు తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏవీ రామంజులరెడ్డి తెలిపారు. శనివారం కొండాపురంలోని రైతు బరోసా కేంద్రం-2లో మండలంలోని వ్యవసాయ గ్రామ సహాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇనుపుట్ సబ్సిడీలు, ఇన్సూరెన్స్ వంటి రాయితీలు అందాలంటే తప్పకుండా పంట నమోదుతోపాటు ఈకేవైసీ చేయాలని సిబ్బందికి సుచించారు. పంట దిగుబడి వచ్చిన తర్వాత పండిన దాన్యంకు మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నా పంట నమోదు చేసుకుంటేనే వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎఈఓ రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు

కడప స్పోర్ట్స్ : ఈనెల 28, 29 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా నారాయణపురంలో నిర్వహించనున్న 45వ రాష్ట్రస్థాయి జూనియర్ (అండర్-19) హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు జిల్లా జట్టు పయనమైంది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా బాలుర జట్టుకు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వి. లక్ష్మణ్ శనివారం కడప రైల్వేస్టేషన్ వద్ద క్రీడాదుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జట్టు కోచ్ మహేష్, మేనేజర్ సందీప్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్: టాటా స్ట్రైవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సెంటర్ అడ్మినిస్ట్రేషన్ కో ఆర్డినేటర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలలపాటు పులివెందులలో శిక్షణ ఉంటుందన్నారు. 18-30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై ఐటీఐ, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 63011 62108 నెంబరులో సంప్రదించాలన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కడప కోటిరెడ్డిసర్కిల్ : నగరంలోని క్రిస్టియన్‌లేన్‌లోని శ్రీ అక్షయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్త్రీల ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ప్రసూతి, గైనిక్ స్పెషలిస్ట్ డాక్టర్ సాగర కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సంతాన లేమి, ఇతర స్త్రీ సంబంధిత అన్ని వ్యాధులకు చికిత్స అందజేస్తామన్నారు. వివరాలకు 90528 28677 అనే నెంబరులో సంప్రదించాలని కోరారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే



6వ కౌన్సిల్ వార్డులో ప్రజలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురం : ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగనన్నదేనని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. శనివారం ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపల్లెలో, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో విభరాపురంలో, గంగాధర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి ఆధ్వర్యంలో 15వ కౌన్సిల్ వార్డులో, ఎస్‌సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మస్తానయ్య, దేవదానం ఆధ్వర్యంలో 6వ కౌన్సిల్ వార్డులో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని వారు ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తప్పని సరిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో 85 శాతం మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, ఇంకా అర్హులుగా ఉండి పథకాలు అందని వారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, రామసుబ్బారెడ్డి, మద్దూరు శ్రీనువాసులరెడ్డి, నారపురెడ్డి, సాదిక్, ఆర్‌వీఎస్‌ఆర్, దస్తగిరి, శంకర్‌రెడ్డి, ఇర్ఫాన్, గౌస్, షావలి, ఖాజా హుసేన్, ఖాజాపీర్, విశ్వం, జిలానీ, టీవీ సుబ్బరాయుడు, జెట్టి నగేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



పెండ్లిమర్రి : మాట్లాడుతున్న ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి

పెండ్లిమర్రి : పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాతసంగటిపల్లె గ్రామ సచివాలయం వద్ద శనివారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే అకాంక్షతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేశాడన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, సర్పంచ్ సుజాత, మాజీ జెడ్పీటీసీ బాస్కర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో వ్యాధులతో బాధపడే వారికి గ్రామ సచివాలయం వద్దనే ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తోందని కొండాపురం వైద్యుడు సాంబశివారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బురుజుపల్లె గ్రామ చివాలయంలో నిర్వహించిన ఆరోగ్యసురక్ష-2 కార్యక్రమంలో రోగులకు వైద్యసేవలను అందించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

రోడ్డుపై చెత్తను వేస్తే జరిమానా విధిస్తాం

పులివెందుల టౌన్ : రోడ్డుపై ఎవరైనా చెత్తను వేస్తే ఇటువంటి వారిపై జరిమానా విధిస్తామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి ఆయన పర్యటించి మాట్లాడారు. పెద్దకొండప్ప కాలనీలో జరుగుతున్న యూజీడీ, మ్యాన్‌హోల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో బైపాస్ రోడ్డులో చెత్తను రోడ్డుపై వేసిన ఇంటి యజమానిని మందలించి మళ్లీ చెత్తను రోడ్డుపై వేస్తే జరిమానా విధిస్తామన్నారు. అనంతరం మెయిన్ రోడ్డులో జరుగుతున్న సెంట్రల్ బోలేవార్డు పనులను, లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులో జరుగుతున్న నీటి సరఫరా పైపులైన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సచ్చిదానందరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు అనే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న మెగా లేఅవుట్‌లో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి ఉపయోగిస్తున్న సిమెంటు, ఇనుము నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి క్యూరింగ్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అక్కడి సిబ్బందికి సూచించారు.

సమష్టి కృషితో జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : మనమందరం సమష్టిగా కృషి చేసి జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం అని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండలంలోని కల్లూరుపల్లె, మారెళ్లమడక గ్రామాల పరిధిలో ఉన్న బూత్ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇప్పటి వరకు జగనన్న ప్రభుత్వం వచ్చాక పార్టీలతో నిమిత్తం లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను ఇచ్చాడన్నారు. మళ్లీ జగనన్నను మనం ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని పథకాల ద్వారా మనకు మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, పాలఏకిరి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సభాపతి నాయుడు, సర్పంచులు పురుషోత్తంనాయక్, నరసింహులు, కిరణ్‌కుమార్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, జనార్ధనరెడ్డి, తదిరులు పాల్గొన్నారు.

'మేము సైతం సిద్ధం' పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికలకు 'మేము సైతం సిద్ధం' అంటూ వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను డిప్యూటీ సీఎం అంజద్‌బాషా ఆవిష్కరించారు. స్థానిక మరియాపురంలోని పాత చర్చి కళావేదిక వద్ద ఆయన పార్టీ నాయకులతో కలిసి ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 27వ తేది నుంచి ఎన్నికల శంఖారావం పూరించారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ పులి సునీల్, కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి, త్యాగరాజు, షఫీ, కంచుపాటి బాబు, లక్ష్మీనారాయణ, అల్ఫోన్స్ పాల్గొన్నారు.

29న విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ

కడప కార్పొరేషన్ : విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 18వ రాష్ట్ర మహాసభ, నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఈనెల 29వ తేదిన జిల్లా పరిషత్ సభా భవనంలో జరుగుతుందని సంఘం అధ్యక్షులు వీరభద్రయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మహాసభకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య, సంస్థ సీఎండీ, డైరెక్టర్లు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ బీసీ ఉద్యోగ సంఘ నాయకులు మురళి, లక్ష్మిపతి, భరణి, రాంమోహన్, రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.